భార్యమాట వినడం మగతనం కాదని అనుకున్న భర్త ఏం చేశాడు?

సి.హెచ్. కామేశ్వరి కథ

# పెళ్ళాంచాటు మొగుడు

అసలు ప్రతీ భర్తకీ ఏదో ఒకసారి తన భార్య అంతగయ్యాళి ఎవరూలేరు? అనో తను కాబట్టి భరిస్తున్నాడు. ఇలాంటి భార్యని అనో తన ఖర్మ కొద్దీ ఈ భార్య దొరికింది అనో అనుకోని భర్తలెవరూ ఉండరని నా అభిప్రాయం.

అఫ్‌కోర్స్ నేను కూడా అలా అనుకున్న సగటు భర్తనే అనుకోండి!

అసలు నాకు ఈ ఆడవాళ్ళను చూస్తే ఒళ్ళుమండిపోతుందనుకోండి.

వేలకువేలు సంపాదించే పురుష పుంగవులు తమ భర్తలైనా, కొడుకులైనా లెక్కచేయరు.

పెళ్ళయ్యేవరకు తల్లి ఒద్దికలో, పెళ్ళయ్యాక పెళ్ళాం కనుసన్నలలో బ్రతికే బ్రతుకైపోయిందిరా దేముడా!

అని భోరున ఏడిచే మగవారి నెందర్నో చూసాను. వారిలో నేనూ ఉన్నాను.

ఇవన్నీ మీకు తెలియనివి కావు. కాని. నాకు తెలిసిన బోధపడిన రహస్యం ఒకటి మీ అందరికీ తెలియచేయాలని నాకోరిక.

అదేమిటో మీరు తెలుసుకోవాలంటే నాగోడు కొంతయినా వినాలి. సారీ చదివి తెలుసుకోవాలి.

మా ఆవిడ గురించి చెప్పాలంటే అసలు ఆవిడ అందం చూసే చేసుకున్నాను. ఆ మాటే నాకు బుద్ధిలేక మా తొలి రాత్రి రోజున, మా ఆవిడ చెవిలో చెప్పి తగలడ్డాను

ఆరోజే నా వీక్ పాయింట్ కనుక్కున్న స్ట్రాంగ్‌మైండెడ్‌గా, మా ఆవిడ ఒక చిద్విలాసం పారేసింది.




"వెర్రిముండా వాడిని" అప్పుడు నాకు తెలియదు నా గొయ్యి నేనే తవ్వుకొన్నానని. ఇదిగో ఇప్పుడు తెలిసింది...

మా ఆవిడ ఎలా వుంటుందీ అంటే, నా భాషలో నా ఆస్వాదనలో, వెన్నతో తేనెనంజుకున్నట్టుగా, తీపి కమ్మదనం కలగలుపుగా కొత్తావకాయ ఘాటులా వేసవిమల్లెల గుభాళింపులా తన ఉనికితో పరిసరాలను

ప్రభావితం చేస్తూ వుంటుంది. చూసారా! నాకు తెలియకుండానే మా ఆవిడను పొగుడుతున్నాను. ఇలా తన కొంగున కట్టుకొని సత్యభామలా మీర జాలగలడా నా యానతి అన్నట్లుగా విర్రవీగుతూ వుంటుంది.

మా మామయ్యలాగ, బాబయ్యలాగ, రంకెలువేస్తూ పెద్దపులిలా ఇంట్లో తిరగాలని, నన్ను చూసి అందరూ ఒదిగొదిగి వుండాలని నా కోరిక.

కాని, నేనంటే ఎవరికీ భయంలేదు సరికదా, పైగా వేళాకోళాలు వెక్కిరింతలూనూ.

పైగా మా ఆవిడకి తెలిస్తే నా పనిపట్టుంది అన్నట్లు వ్యంగ్యోక్తులు నా కడుపుమండేలాగ.

ఇంటి పెత్తనమంతా మా ఆవిడ చేతిలో పెట్టడం నా ఇంకో బుద్ధి తక్కువ పని.

ఇంకేముందీ. పనిమనిషి, చాకలి, పాలవాడు, పిల్లలు ఇంటిలో అద్దెకున్న వారు, కిరాణా షాపువాడు, అందరికీ ఆవిడతోనే పని, నాతో ఏ పనీ వుండదు.

వాళ్ళందరి దృష్టిలో ఆవిడే యజమానురాలు. ఆవిడ లేకపోతే నేనో అనామకుడిని అన్నట్లు ఓ చూపుపారేసి.

తరువాత ఆవిడతో మాట్లాడ్తామండి అని చెప్పేసి వెళ్ళిపోతారు. వీళ్ళ మొహం మండ. వాళ్ళకి ఆవిడగారి మొగుడ్ని నేనని, నెలకి అయిదువేలు సంపాదించుకునే పురుష లక్షణం కలవాడినని, కొంచమైనా ఇంగితం ఉండవక్కరలేదూ! అని కుతకుతలాడి పోతున్నామ అంటే నమ్మండి.

దానికి సాయం నేను మరింత రగిలిపోయేలా మా ఆవిడ ఫ్రెండు నాగరత్నం నా పుట్టినరోజు సందర్భంగా బహుమతి అంటూ ఓ ప్యాకెట్ ఇచ్చింది. ఈ పిపీవారి మహాతల్లి "ఏమిచ్చిందా?" అని కుతూహలంగా విప్పిచూస్తే గోడకి తగిలించుకునే కొటేషన్ షీల్డ్.

దాని మీదున్న వాక్యాలు నన్ను పరిహసించినట్లయి నాలో నేను కుళ్ళి పోయానంటే నమ్మండి. అందులో రాసి ఉన్న వాక్యాలకి తెలుగులో అర్థం చెప్పాల్సి వస్తే ఈ ఇంటికి నేను చక్రవర్తిని ఇక్కడ నా అనుమతి లేనిదే ఏమీ జరుగదు. ఇదంతా కేవలం నా శ్రీమతి అనుమతితోనే అని ఉంది.

అది చదివిన అందరూ నా మొహం మీదా ఫకాలున నవ్వితే "మా రాక్షసి" అదే మా ఆవిడ కొంగు అడ్డం పెట్టుకొని ముసిముసిగా నవ్వుతూ ఓరగా ఒక కొంటె చూపు విసిరింది.

ఆ నాగరత్నం పెద్ద ఘనకార్యం చేసినట్లు, ఫోజు కొడ్తూ ఎత్తు పళ్ళన్నీ బయటపడేలా, విరగబడి నవ్వుతోంటే కారం రాసుకున్నట్లయి భగ్గుమనిపోయాను.

కాని, పైకి వెర్రిలో నవ్వు నటించాను. కాని మనసులో ఆలోచించాను. ఇలా ఇంటిలో బైటా అన్ని చోట్లా హెన్ పెకెడ్ హజ్బెండ్‌లా పేరు పడి ఎలా బ్రతకాలి? అని రకరకాలుగా వాపోయాను.

సరిగ్గా అప్పుడే మా పక్కింటి వనజ ఆమె భర్తకి గొడవలు ముదిరిపోయి విడిపోతున్నారని తెలిసి మా కాలనీలోని వెర్రిరు పెద్ద మనుష్యులు వారికి నచ్చచెప్పి వారిని కోర్టు

దాకా వెళ్ళనీయకూడదని ప్రయత్నాలు చేసారు.

వింత ఏమిటంటే నా భార్య మీద ఇంత అక్కసు పెట్టుకున్న నేను కూడా వారిలో ఒకరిని.

ఆరోజే నా మనసులో కొత్తద్వారం తెరుచుకొని నిక్షిప్తమైన విచక్షణా జ్ఞానం జాగృతి చెందింది. దానికి కారణం ముమ్మాటికి కృష్ణమాచార్యగారే. అదెలాగా అంటే ఇలాగ... చదవండి మరి...

* * * * *

ఆరోజు నేను మా ఆవిడ జానకి కృష్ణమాచార్యగారి సతీమణి దమయంతి, మా ఎదురింటి మోహనరావు వారి సతీమణి సరోజాదేవి, అందరం కలిసి వనజ వాళ్ళ ఇంటికి వెళ్ళాము.

మేము వెళ్ళేసరికి వనజ ఆమె భర్త ఎడమొహం, పెడమొహంగా వున్నారు. హాలులో సూట్ కేస్ బాస్కెట్ ఉన్నాయి.

వాళ్ళపిల్లలు పప్పీ, డాలీ ఇద్దరూ బిక్క మొహాలతో ఉన్నారు. నిజం చెప్పొద్దూ! ఆ పిల్లల్ని చూస్తే గుండె కలుక్కుమనింది. ఈ తల్లిదండ్రుల గొడవలకి పిల్లలు ఎంత నలిగిపోతున్నారో అనిపించింది.

వాళ్ళిద్దరూ మమ్మల్నందర్నీ చూడగానే కొంచెం సిగ్గుపడ్డట్లుగా కన్పించారు. తడబడ్తూ "రండి రండి కూర్చోండి" అని మా అందరికీ కుర్చీలు చూపించారు.

అందరం కూర్చున్నాక కృష్ణమాచార్యగారు వీరిద్దరినీ ఉద్దేశించి "మీరిద్దరికీ ఏవో మనస్పర్థలు వచ్చి విడిపోతామని గొడవలుపడ్తున్నారని తెలిసింది నిజమేనా?" అని ప్రశ్నించారు డైరెక్టుగా రంగంలోకి దూకుతూ. అంతే ఆ భార్యాభర్తలు ఇద్దరూ పందెపు కోళ్ళలా తెగ రోష పడిపోతూ ఒకరిపై ఒకరు వాగ్దానాలు విసురుకుంటూ ఒకరిపై ఒకరు అభియోగాలు చెప్పడం ప్రారంభించారు. వాటి సారాంశమంతా ఒకటే.

## మోసం!



ప్రియురాల్ని కొంటెగా అడిగాడు కిరణ్

"అపర్ణా... నేను నిన్ను మోసంచేసి వెళ్లిపోతే నువ్వేం చేస్తావ్."

"ఆదుకోటానికి ఎంతమందిలేరు" అంటూ నాలిక్కరుచుకుందామె.

—యం.వి.కిరణ్ కుమార్
(విజయవాడ)

అదేమిటంటే నన్ను అణగ్రదొక్కాలని ఆయన చూస్తున్నారు. పదిమందిలో నన్ను అవమానించి నా అభిమానాన్ని దెబ్బకొడ్తున్నారు. దుర్వ్యసనాలతో ఇంటిని నరకం చేస్తూ శాడిస్టులా ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి మనిషితో వేగలేను'' అని వనజ గోల.

''నన్ను ఆడంగి వెధవని చేసి ఆటలాడిద్దామని చూస్తోంది. నా సరదాలన్నింటికీ అడ్డొస్తోంది. సంపాదించుకొంటున్న వాడ్ని.

''ఆఫ్టరాల్ పెళ్ళానికి భయపడి, అవన్నీ మానేసి చవటలా హెన్ పెక్డ్ హజ్‌బెండ్‌లా'' వుండాలంటే నా వల్ల కాదు పోతే పోనివ్వండి అని అంటూ అతను చెలరేగిపోయాడు. ఆ తర్వాత రకరకాలుగా వారిద్దరినీ అతికష్టం మీద అందరం శాంతపరిచాము.

ఆ తర్వాత కృష్ణమాచార్యగారు వారిద్దరినీ ఉద్దేశించి అనునయింపుగా మందలింపుగా వారిలోని లోటుపాట్లను సరిదిద్దుకోమని చెప్పారు చివరగా నన్నూ మా ఆవిడని చూపిస్తూ.

''చూడండీ మన మూర్తిగారు. జానకిగారు ఎంత అన్యోన్యంగా ఉంటారో! ఈ జంటని చూసైనా ప్రతీజంటా తమని తాము దిద్దుకోవాలి.

ఆయనేం సంపాదించారో మనకి తెలీదు. ఆవిడేం సమర్థిస్తారో, మనకి తెలియదు. అలా వుండాలి సంసారాలంటే, జానకిగారిలోని అణకువ, మూర్తిగారిలోని ఆత్మీయత ప్రతీజంటలోనూ వుంటే ఇలా గొడవలు ఎందుకువస్తాయి? అని అంటుంటే నిజం చెప్పొద్దూ, కొంచెం గర్వంగా అన్పించినా ఇల్లాలివైపు ఓరగా చూసాను. జానకి కూడా ముసిముసిగా నవ్వుకొని నా వైపో చూపుపారేసి వనజ నుద్దేశించి ''చూడమ్మా వనజా! స్వీటుపక్కన హాటు ఉన్నప్పుడే స్వీటులోని తియ్యదనం. విలువ తెలుస్తుంది. అలా ప్రతి ఇళ్ళలోనూ సరసాలు వుంటాయి. విరసాలు వుంటాయి. వుండకుండా ఎవ్వరూ వుండరు. కృష్ణమాచార్య

## మైనస్!




టాబూ హిందీ నటి అయినా, తెలుగులో వెంకటేష్ పక్కన హీరోయిన్‌గా యాక్ట్ చేసింది కూడా. ఆ వెంకటేషే ఇప్పుడు హిందీ 'వంటి'లో హీరోగా యాక్ట్ చేస్తున్నా హీరోయిన్ మాత్రం టాబూ కాదు, కరిష్మా! ఇందుకు కారణం ఏమిటంటే— ''ఏంలేదు. హీరోయిన్‌కి ముగ్గురి బ్రదర్స్ వుంటారు, ఆ బ్రదర్స్ కంటే టాబూ అయితే పొడుగు అవుతుంది. అదే కరిష్మా అయితే చక్కగా సరిపోతుంది'' అని అంటున్నాడు వెంకటేష్! టాబూ పొడుగవడం ఇక్కడ మైనస్ పాయింటయిందన్నమాట? పూర్ టాబూ!

—స్టార్

అన్నగారు చెప్పినట్లు, మా జీవితాల్లో అన్యోన్యత కేం తక్కువలేదు. అలాగని మేమస్సలు ఎప్పుడూ గొడవలు పడలేదు అని అనుకోకండి.

హామ్మో "ఈ నలభయి ఏళ్ళ దాంపత్యంలో ఈయన ఎంత విసిగించారో ఎవరికి తెలుసు. కాని సంసారంలో ఎవరో ఒకరు సర్దుకుపోవాలి. ఆ ఎవరో మనమే అయితే పోలా? అందుకే ఆయన ఈ రోజుకీ, పసిపిల్లాడిలా మంకుపట్టు, అలకలు వదలక పోయినా, ఆయనని మురిపెంగానే చూసుకుంటున్నాను. ఇప్పుడు ఆయనలా వుండకపోతే నాకే నచ్చరు" అని అనేసరికి అందరూ నవ్వేసారు. చివరికి వనజ ఆమె భర్త రామంతో సహా, మరో అరగంట తర్వాత వారిద్దరూ పూర్తిగా కాంప్రమైజ్ అయి" మేము కోర్టు దాకా వెళ్ళం. ఈ సంగతే మర్చిపోతాం అన్నాక, ఎవరిళ్ళకివాళ్ళం వచ్చేసాము.

కాని నాకు జానకి, అదేనండి మా ఆవిడ మీద గుర్రుగా ఉంది. నన్ను అందరి ఎదురుగా పసిపిల్లాడిలా పోల్చినందుకు తననేదో రాచి రంపాన పెట్టినట్లు తనే పెద్ద ఓరిమి వహించినట్లు మాట్లాడిందని, దాన్ని మనస్సులో యిముడ్చుకోలేక జానకి కాఫీ గ్లాసులతో రాగానే నా గ్లాసు అందుకొంటూ అసలే నా బ్రతుక్కి విలువలేదు" పెళ్ళాం చాటు మొగుడని అంటున్నారు. ఇప్పుడు నిన్నేదో ఆరడి పెట్టేవాడినని నువ్వే ఓర్మి వహించావని గొప్పలు చెప్పుకున్నావు. నాకంటూ పరువన్నది ఉంచవా?" ఉక్రోషంగా అడిగాను. నా మాటల్లోని ఉక్రోషానికో, మరెందుకో జానకి పక్కున నవ్వింది. మెల్లగా నవ్వునాపుకొని "మీకీ మాత్రం కూడా తెలియదండీ. ఆ అమ్మాయి మొగుడి ధాష్టీకానికి విరక్తి చెందింది. "అదేదో నీ ఖర్మ, మా అదృష్టం కొద్దీ నా భర్త మంచిగా చూసుకొంటున్నాడు" అని చెప్తే, ఆ అమ్మాయి మొగుడి దారికి వెడుతుందా!



ఇది లోక సహజం తల్లీ! ఇలాంటివి మేమూ పడ్డాము అని చెప్తే ఓహో అందరింట్లోనూ ఉన్నాయన్న మాట అనుకొని సర్దుకుపోతుంది. అయినా నేనేం అబద్ధం చెప్పాను?'' ఇదిగో ఇప్పుడు అలగలేదు'' అని కొంటెగా అని అయినా ప్రతీ మగవాడూ, తన భార్యని లొంగదీసుకోవాలని కళ్ళెం వేసిన గుర్రంలా, భార్యని తన అదుపాజ్ఞలలో పెట్టుకోవాలని ఆశించడం, సమాజం దృష్టిలో భార్య చాటుమొగుడిగా పేరుగాంచకూడదని సతమతమవడం చూస్తే నాకు జాలేస్తుందండీ. ఎందుకంటే భార్యాభర్తలు ఎప్పుడు ఒకరి మాట ఒకరు వింటూనే, మనుగడ సాగిస్తారు. కాని అది మర్చిపోయి ఎవరెక్కువా? ఎవరు తక్కువా? అని వాదించుకుంటారు. అసలు నన్నడిగితే, భర్తలు అనురక్తితో భార్యలకు సహకరిస్తుంటే ఉన్న అందం, భార్యలని అణగద్రొక్కే భర్తలకి అవకరంగా మారుతుంది. అయినా ఈ వయస్సులో మనకెందుకు లెండి ఈ వాదనలు అని అనేసి ఖాళీగ్లాసులు తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది.

నేను ఓ నిముషం అలాగే కూర్చుండిపోయాను. ఆమె మాటలకి నాలో నాకే ఆనందం. జానకిలాంటి మంచి భార్యని పొందడం నా అదృష్టమని అందరూ పొగడటంలోని అసలు నిజం నాకు అవగతమైంది. జానకి సమాజంలో నా స్థానం నాకు లభించాల్సిన గౌరవం భంగమయ్యేలా ఏనాడూ ప్రవర్తించలేదు. పైపెచ్చు నల్గురిలో నన్ను ఉన్నతంగా నిలబెట్టి, తద్వారా మా దాంపత్యానికే వన్నె తీసుకువచ్చింది. ఇలాంటి సుగుణాల రాశి నా భార్య అయినప్పుడు "నేను పెళ్ళాం చాటు మొగుడ్ని అయితేనేం?'' అని మొదటిసారిగా అనుకుంటూ నిశ్చింతగా వెనక్కి వాలాను.

*

# స్టార్!



హిందీలో పనికిరారని నెట్టేసిన తారలు దివ్యభారతి, ఖుష్బూ, రూపిణి, సోనూవాలియా ఇంకా కొందరు... దక్షిణ తారలుగా వెలిగిపోతున్నారు.

దివ్యభారతి సినిమాకి 10 లక్షలు తీసుకుంటోంది. ఖుష్బూ 8 లక్షలు తీసుకుంటోంది. తమిళంలో ఈమె నెం.1 నటిగా వెలిగిపోతోంది. అది అలా వుంచి రజనీకాంత్‌తో ఒక్కసారి డాన్స్ చేసినందుకుగాను సోనూవాలియా 2 లక్షలు కొట్టేసింది.

ఇప్పుడు వాళ్లని ఫ్లాప్ యాక్ట్రెస్‌లని ఎవరనగలరు?

—లావణ్య